ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 14-05-2025 సమయం 1.10 P.M.

ముఖ్యాంశాలు

1. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి సిబిల్ స్కోర్ ను పరిగణనలోకి తీసుకోబోమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు
2. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో రేపటి నుంచి సరస్వతి నదీ పుష్కరాలు ప్రారంభమవుతాయి.
3. సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.
4. ఈ రోజు రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**రాజీవ్ యువ వికాసం**

రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి సిబిల్ స్కోర్ ను పరిగణనలోకి తీసుకోబోమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద 2.4 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రమునకు నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏవిధమైన రుణాలు తీసుకోని వారికి రాజీవ్ యువ వికాస్ రుణాలు ఇస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న రాజీవ్ యువ వికాస్ మంజూరు పత్రాలు అందజేస్తామని చెబుతూ....

**సౌండ్ బైట్... ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

PTC- B.KGM

**సరస్వతీ పుష్కరాలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో రేపటి నుంచి సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. దక్షిణ భారత్లో కాళేశ్వరంలో మాత్రమే సరస్వతీ పుష్కరాలు జరుగుతున్నాయి. ఈ నెల 26వ తేదీ వరకు జరిగే ఈ పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. పుష్కర స్నానాల నిమిత్తం భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. నదీ హారతి కోసం ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేపు ఆవిష్కరిస్తారు. కాగా పుష్కరాల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను ముఖ్యమంత్రి ఈ రోజు ఆహ్వానించారు.

డెస్క్

**CJI GAVAI-OATH**

సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉదయం రాష్ట్రపతి భవన్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జస్టిస్ గవాయ్తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. నిన్న పదవీ విరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో జస్టిస్ బి ఆర్ గవాయ్ నియమితులయ్యారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, పలువురు కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

NSD

**UPSC-CHAIRMAN**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్గా డాక్టర్ అజయ్ కుమార్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. డాక్టర్ అజయ్ కుమార్ UPSC ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రోజు

నుండి ఆయన పదవీకాలం ప్రారంభమవుతుందని కేంద్ర సిబ్బంది , శిక్షణ శాఖ ఒక ఉత్తర్వులో పేర్కొంది. డాక్టర్ అజయ్ కుమార్ 1985 బ్యాచ్ కేరళ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. కాగా, ఆయన గతంలో ఆగస్టు 2019 నుండి అక్టోబర్ 2022 వరకు రక్షణ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.

NSD

**సమాచార కమిషనర్లు**

రాష్ట్ర సమాచార కమిషనర్లుగా పీవీ శ్రీనివాసరావు , మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి కొద్ది సేపటి క్రితం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , పలువురు ప్రముఖుల సమక్షంలో ప్రధాన సమాచార కమిషనర్ Dr. G. చంద్రశేఖర రెడ్డి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వీరిని సమాచార కమిషన్ సభ్యులుగా ఇటీవల ప్రభుత్వం నియమించింది.

MSL

**కడియం**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లాలోని చిల్పూర్ మండలంలో గార్లగడ్డ తండాలో ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఈ రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టుగా గార్ల గడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

పిటిసి, జనగామ

**మిస్ వరల్డ్**

రాష్ట్రంలో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పోటీదారులు ఈ సాయంత్రం వరంగల్, ములుగు జిల్లాలను సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు రెండు బృందాలుగా ఈ

జిల్లాలను సందర్శించనున్నారు. ఓ బృందం వరంగల్ జిల్లాలోని చారిత్రక ఓరుగల్లు కోటను , హనుమకొండలోని వేయి స్థంభాల గుడిని సందర్శిస్తారు. మరో బృందం ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తుంది. ఈ నేపథ్యలో వరంగల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు మా వరంగల్ ప్రతినిధి  వీణా వాణి అందిస్తారు.

**సౌండ్ బైట్: వీణావాణి**

పీ టీ సీ యాదాద్రి భువనగిరి, వరంగల్, డెస్క్

**యాదగిరి గుట్ట**

కాగా, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రేపు సాయంత్రం బ్రేక్ దర్శనం, జోడు సేవలను రద్దు చేసినట్లు ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి రేపు సాయంత్రం మిస్ వరల్డ్ పోటీదారులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

పీ టీ సీ, యాదాద్రి భువనగిరి

**నియామక పత్రాలు**

టీఎస్‌పీఎస్సీ ద్వారా నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లు , జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లుగా ఎంపికైన వారికి ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామకపత్రాలు అందజేస్తారు. ఈ సాయంత్రం హైదరాబాద్‌లోని జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామకపత్రాలు అందించనున్నారు. అనంతరం నీటిపారుదల శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు.

డెస్క్

**వాతావరణం**

ఈ రోజు రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్ ,

నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ – మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ , వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా కొమరం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట తదితర జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.  ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లాలో నిన్న కురిసిన అకాల వర్షం కారణంగా కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం తడిసింది. పలు చోట్ల మామిడి నేల రాలింది. అకాల వర్షాల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ కిష్టంపేట రహదారిపై రైతులు ఆందోళన చేపట్టారు.

పీఎన్/మంచిర్యాల

**ఉపాధి హామీ**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ మండలంలోని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.  కూలీలకు టెంట్లు , తాగునీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**సౌండ్ బైట్: ముంజం ఆనంద్ కుమార్**

పిటిసి, ఆసిఫాబాద్ జిల్లా

**బౌద్ధ భిక్షువులు**

నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్‌లో బుద్ధ వనాన్ని బౌద్ధ భిక్షువులు సందర్శించారు. నిన్న సాయంత్రం సాగర్ కు వచ్చిన బౌద్ధ బిక్షువులు బుద్ధవనంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపిన

అనంతరం నాగార్జునకొండకు లాంచీలో వెళ్లారు. అక్కడి పురావస్తు మ్యూజియాన్ని , పునర్నిర్మిత నిర్మాణాలను పరిశీలించారు. అలాగే సింహళ విహారం , మహా స్తూపం సందర్శించారు. బౌద్ధ భిక్షువుల వెంట తెలంగాణ టూరిజం అధికారి రామ్ కుమార్ ఉన్నారు.
పిటిసి, నల్లగొండ

**వేములవాడ బంద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓ ప్రార్థనా మందిరాన్ని అభివృద్ధి పేరుతో జూన్ 15 నుంచి రెండేళ్ల పాటు మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రేపు వేములవాడ పట్టణ బంద్‌కు అఖిలపక్షం పిలుపునిచ్చింది. సర్కార్ నిర్ణయాన్ని నిరసిస్తూ రేపు చేపట్టబోయే వేములవాడ బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వ్యాపారులంతా స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేయాలని కోరింది.
ఎం.ఎస్.ఎమ్